# కేశవర్ధిని

## షాంపూ

(రోజ్ మరియు శాండల్)

మీ కేశములను పరిశుభ్రంగా, పరిమళంగా ఉంచుతుంది.

తయారు చేయువారు:

కేశవర్ధిని ప్రాడక్ట్స్,

మద్రాసు – 14.




GP-3




ARAVIND LABORATORIES, P. B. 1415, MADRAS-17.

## జెలసీ

పైగా—భార్యని భర్త 'మీరు'ని సంబోధించ రాదు. గనక రావ్ శకుంతల భర్త కాదు. అతను ఒక మానవుడు. మంచి 'గీత' గల మగవాడు. అందుచేత అతనీవేళ లోకనాథం స్థానంలో కూచున్నాడు.)

'మీట్ మిస్టర్ రావ్! ఎ ఫ్రెండాఫ్ మైన్.'

నేను రావ్‌ని మీటవ్వకూడదనుకున్నాను. కాని, తప్పలేదు. తెచ్చిపెట్టుకున్న నవ్వుతో కరచాలనం చేసేను. అప్పుడు గూడా ఆ పక్షి శకుంతలకి దూరంగా జరగనూ లేదు. కనీసం లేవనూ లేదు.

వాక్కు మొచ్చిందిగాని కోరెత్తలేక పోయేను.

రావ్ నన్ను కూచోమన్నాడు. ఎదురుగా వున్న సోఫాలో కూచున్నాను.

'ఏదో విశేషం లేకపోతే విశాఖకి రారు. చెప్పండి.' అన్నది శకుంతల.

(ఎలా చెప్పేది? ఏమని చెప్పేది? పోనీ, చెప్పేదేమిటి? నా చిరుగుల బతుకు గురించి, బరువు జీవితం గురించి చెప్పేదా? ప్లీజ్ శకుంతలా నన్ను మావూరికి తోలు శకుంతలా. శకుంతలా ప్లీజ్. నీ చేతులివి శకుంతలా— కళ్ళకద్దుకుని పోతాను శకుంతలా అని యాచించేదా? ఏమీ తోచకుండా వుంది! ఏదొకటి చెప్పాలి. తప్పదు.)

'ఫర్వాలేదు చెప్పండి. రావ్‌గారేం పరాయి వారు కాదు. మా వారికి ఆంతరంగిక స్నేహితులు. చెప్పండి.' మళ్ళీ శకుంతలే అనేసింది.

(తన మొగుడి యొక్క ఆంతరంగిక స్నేహితుడు శకుంతల పక్కగా ఒకే సోఫాలో అంటిపెట్టుకు కూర్చోవచ్చు తప్పులేదు. ఆ మరో పరాయి వెధవ నిక్షేపంగా చూచి భరించవొచ్చు. అదీ తప్పుకాదు. నిన్ను ప్రేమించేను శకుంతలా! అని ఉత్తరం రాసి దాని కింద సంతకం చేయకపోతే తప్పా? బాగుందమ్మోయ్! మంచి పాఠాలే!)

నేను చెప్పేను—

'లోకనాథంగార్ని కలుసుకుందామని వొచ్చేను.'

'అరెరె ... చెప్పేరుకాదు. వారు రాత్రే బొంబాయి వెళ్ళిపోయారు. మరో వారానికి గ్గాని రారు. ఎలా?... అంతర్జంటు మేటరేమైనా వుందా. అభ్యంతరం లేకపోతే నాతో చెప్పండి. అవసరమైతే ట్రంక్ బుక్ చేద్దాం.'

లోకనాథంగారి భార్య నాకు తెలిపిన ఈ

